APEPDCL
ఏపీఈపీడీసీఎల్
**Eastern Power**
**Distribution Company of A.P. Ltd**
ఆంధ్ర ప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ

Corporate Communication Wing
Seethammadhara,
Visakhapatnam-13.
Ph No: 0891-2582110 Cell: 9440812384
Visit us at:www.apeasternpower.com
e-mail:mgr_cc@apeasternpower.com

పత్రికా ప్రకటన

# 60 కోట్ల రూపాయలతో 28 పట్టణాల్లో అత్యాధునిక కాల్ సెంటర్లు

## ఏపీఈపీడీసీఎల్ సీఎండీ అహ్మద్ నదీమ్

ఆంధ్ర ప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణి సంస్థ(ఏపీఈపీడీసీఎల్) పరిధిలోని ఐదుజిల్లాల్లోని 28 ముఖ్య పట్టణాల్లో వినియోగదారుల సేవలు మెరుగుపర్చడానికి 60 కోట్ల రూపాయలతో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం మెరుగుపరుస్తున్నామని సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ అహ్మద్ నదీమ్ తెలిపారు. భారత 64 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆయన విశాఖపట్నంలోని కార్పొరేట్ కార్యాలయంలో పతాకావిష్కరణ చేసిన అనంతరం ఆయన పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం ఆయన స్వాతంత్ర్యదినోత్సవ సందేశంలో మాట్లాడారు. వినియోగదారులే సంస్థకు ఎంతో ముఖ్యమని వినియోగదారుల సేవలు మెరుగుపర్చడానికి ఎంతో ప్రదాన్యత ఇస్తున్నట్టు ఆయన చెప్పారు.ఆర్ఏపీడీఆర్పీ కింద 60 కోట్ల రూపాయలతో కంపెనీ పరిధిలోని 28 పట్టణాల్లో ఐ.టి.ఆదారిత సేవలను మెరుగుపరుస్తున్నామని ఆయన చెప్పారు.ఈ పథకంలో బాగంగా వినియోగదారులకు సేవలు అందించేందుకు విశాఖపట్నంలోని కార్పొరేట్ కార్యాలయంలో సెంట్రలైజ్డ్ కాల్ సెంటర్ విభాగాన్ని ఏర్పాటుచేయనున్నట్టు చెప్పారు. విద్యుత్ పంపిణి రంగాన్ని వేదిస్తున్న విద్యుత్ పంపిణి ,ప్రసార నష్టాలు తక్కువ కలిగిన కంపెనీగా దేశంలోనే ఏపీఈపీడీసీఎల్ రికార్డు సృష్టించిందని అన్నారు. రానున్న కాలంలో విద్యుత్ పంపిణి, ప్రసార నష్టాలు 8 శాతానికి తగ్గించేదిశగా ప్రయత్నిస్తున్నామని ఆయన అన్నారు. విద్యుత్ నష్టాలు తగ్గించడానికి సిబ్బందినుంచి అధికారుల వరకు ప్రతి ఒక్కరి సహకారం అవసరమని ఆయన అన్నారు. సంస్థ పరిధిలోని ఐదు జిల్లాల్లో రాజీవ్ గాంధీ గ్రామీణ విద్యుద్దీకరణ పథకం కింద 5,76,159 బి.పి.ఎల్. కుటుంబాలకు, 6,831 గ్రామాలకు,1243 అవాసాలకు విద్యుత్ సౌకర్యం కల్పించడం జరిగిందని తెలిపారు.గత ఆర్థిక సంవత్సరంలో మన సంస్థ 18 కోట్ల రూపాయలు లాభాలుఅర్జించిందని తెలిపారు. సంస్థలో ఖాళీగా ఉన్న సబ్ ఇంజనీర్ పోస్టులను భర్తీచేశామని ఆయన పేర్కొన్నారు. త్వరలో ఏ.ఇ.,జె.ఏ.ఒ., ఇతర పోస్టుల భర్తీకి చర్యలుతీసుకుంటున్నామని ఆయన చెప్పారు. వ్యాపార దృక్పథంతోకాకుండా ప్రజా ప్రయోజనమే పరమావధిగా మనం ముందుకువెళ్తున్నాం.విద్యుత్ వెలుగులు ప్రసరించడం ద్వారా మనం సామాజిక సేవ చేస్తున్నట్టే. కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు వి.సూర్యణారాయన,హెచ్.వై.దొర, వై.నారాయణ, పి.హరిప్రసాద్, సీజీఎం ఓ అండ్ సీఎస్ బి.రమేష్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

Dy.General Manager-Corporate Communication,
APEPDCL,Corporate Office,Visakhapatnam.

**To**
**All The Buareu Chiefs/ Editors/Staff Reporters,**
**Print and Electronic Media,**
**Visakhapatnam.**

PNo: CCW/APEPDCL/Issued on Date:15-08-10